
# ఇదిగో నా మనసు

వడలి రాధాకృష్ణ




**"మమ్మీకి నేను ఓ పెద్ద గైనకాలజిస్టు కావాలని తాపత్రయం.. డాడీ అయితే సరేసరి నన్ను ఓ పెద్ద సర్జన్ కావాలని కలలు కనేవారు. నాకసలు ఆ డాక్టర్ కోర్సంటేనే ఇష్టం లేదు. కానీ ఇంట్లోవాళ్ళిద్దరి పోరు పడలేక ఇంటర్‌లో బై.పి.సి. గ్రూప్ తీసుకున్నాను. ఎప్పుడూ నేను డాక్టరు కావాలనుకోలేదు. చక్కగా బి.కాం చేసి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం చెయ్యాలనే బుల్లి ఆశ నాది.**

అమ్మ సాధించేది.. నాన్న సతాయిచేవారు. నేను మాత్రం మెడిసిన్ సుతరామూ ఇష్టం లేదనేదాన్ని. ఇక స్నేహితులైతే సరేసరి. నన్ను చదువురాని దద్దమ్మా. . . బుర్రలేని బడుద్ధాయి అంటూ టోటల్‌గా నన్నో వెర్రిదానిలా జమకట్టారు అందరూ.

వారికి నేనంటే ఏమిటో తెలియజేయాలనే కసి నాలో.. ఆ క్షణాన నన్ను నేను నిరూపించుకోవాలని నిర్ణయించుకున్నాను. చివరికి వాళ్ళ మాటల్ని సీరియస్‌గా తీసుకొని చదివాను. ఆ హేళనలు నాలో పట్టుదలను పెంచాయి. బుద్ధిని సమకూర్చుకున్నాను. మెడిసిన్‌లో ర్యాంక్ సంపాదించుకోవడం ధ్యేయమైంది నాకు. అప్పుడు రాత్రికి పగలుకి తేడా తెలియలేదు. నాలోని పట్టుదలకి మమ్మీ పొంగిపోయింది. డాడీ తబ్బిబ్బైయపోయారు. స్నేహితులు నాలోని మార్పుకు ఆశ్చర్యపోయారు. అందరూ ఊహించినట్లుగానే ఎమ్.సెట్‌లో పద్దెనిమిదో ర్యాంకు సంపాదించాను. ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతి, వెనుకబడిన ఏరియా నుండి వచ్చిన స్టూడెంట్ మెడిసిన్‌లో అంత ఉన్నతమైన ర్యాంకు పొందిందనే సరికి అంతా నన్ను ఆకాశానికి ఎత్తేశారు. కౌన్సిలింగ్‌లో నంబర్ ఒన్ కాలేజీలో అడ్మిట్ అవుతానని అందరూ ఊహించారు. కానీ ఆ అవకాశాన్ని కాలదన్ని నేను చదువుదామనుకున్న బి.కాంలో చేరాను" శ్రీనీల మాటలు కేదార్‌కి ఒక్కసారి ఆశ్చర్యాన్ని, ఆలోచనని కలుగజేస్తుంటాయి.

"విలక్షణమైన వ్యక్తితత్వం" అని ఎన్నోసార్లు సంభ్రమంగా అనుకోకుండా ఉండలేకపోయేవాడు. అమెలోని "తాను అనుకున్నదానికి ఎట్టి పరిస్థితులలోనూ కట్టుబడి పనిచేసే తత్వం" అతనికి ఎంతగానో నచ్చుతుంది. ఎందరికో అందని అందమైన అవకాశాన్ని హరింపజేసుకుంది. ఊహకందని వ్యక్తిత్వాన్ని ఆపాదించుకున్న ఆమెను అదేపనిగా తలచు కోవడం ఆ ఊరు వచ్చినప్పటి నుండి అలవాటయిపోయింది కేదార్‌కి.

"హలో సార్! ఏం చేస్తున్నారు? డిన్నర్ కంప్లీట్ చేశారా? బీట్‌రూట్ ఫ్రైలో కొంచెం

## తండ్రి ప్రేమ!

రెచ్చగొట్టే ప్రకటనలతో లాభం లేదనుకుందేమో బిపాసా, "అమితాబ్‌ని చూస్తే తన స్వంత తండ్రిలా ఫీలయ్యా"నని చెప్పింది. 'ఐత్‌బార్' సినిమాలో బిపాసా, అమితాబచ్చన్ తండ్రికూతుళ్ళులా నటిస్తున్నారు. "పాత్రపరంగా ఏమో కానీ, ఆయన నా పట్ల చూపిన ప్రేమాభిమానాలు చూస్తే నిజంగా ఆయనే నా తండ్రిలా అనిపించింది. ఆయన దగ్గర నేనెన్నో మెలకువలు నేర్చుకున్నా" అని చెప్పింది. ఆ మాటలు వింటూ ప్రక్కనే వున్న ఓ వ్యక్తి అమితానందం చెందుతున్నాడు. ఆయనెవరో కాదు అమితాబచ్చనే!



సాల్ట్ ఎక్కువయిందనుకుంటా. సారీ! కుక్‌కి చెప్పానులెండి రేపటి నుండి ఇక ఆ పొరపాటు జరగదు."

"సరే! నన్ను చాలా క్లోజ్‌గా అబ్జర్వ్ చేస్తున్నట్లున్నారే" ఆవలివైపు నుండి ఆ అందమైన గొంతు ఆహ్లాదంగా వినిపించేసరికి తన చేతిలోని ఫోన్ మరింత మృదువుగా పట్టుకొని అన్నాడు.

"అవును సార్! జగమంతా కేదారమయం అయినప్పుడు ఈ కేదారనాథుని గమనిస్తూ ఉండకపోతే ఎలా చెప్పండి?" మరిమళించిన మనసుతో పలికేసరికి,

"నేనెవరికీ నాథుణ్ణి కాదే" అంతే స్థాయిలో మంద్రత నిండిన స్వరానికి ఒకింత మధురమైన మత్తును జోడించి అన్నాడు.

"మీరు ఇప్పుడు చూస్తున్న పవిత్రబంధం సీరియల్ ఎంతవరకు వచ్చింది" తేనెలూరే శ్రీనీల మాటలకి తీయగా సమాధానమిచ్చాడు.

"వేకప్ కాల్ చేయమంటారా?"

"సుప్రభాతం పలికితే ప్రభాత సంధ్య ప్రభవిస్తుంది" భావయుక్తంగా పలికాడు.

"నాలుగా.. ఐదా!"

"గంటలు ఎన్నయినా నీ గళం గుడిగంటలులాగా గుబాళిస్తుంది."

"మీలో నచ్చిన అంశం మి సెన్స్ ఆఫ్ హ్యూమర్."

"ఊహలు తటిల్లతలయినప్పుడు హ్యూమర్ మెరుపు ముత్యాలు ప్రభవిస్తాయి."

"సార్‌ని డిస్టర్బ్ చేశానా?"

"డిస్టర్బ్ చేయబడాలనేగదా నా బాధంతా!"

"బాధ ఎందుకు?"

"ఎందుకేమిటి ప్రశాంత వాతావరణం.. చక్కని ఏ సి సూట్. బెల్ కొడితే పరుగెత్తుకొచ్చే బురర్స్. ఏ ఎన్‌ఫర్మేషన్ కావాలన్నా క్షణాల్లో రియాక్ట్ అయ్యే ఇక్కడి అధికారులు. నాకు బాసిజాన్ని అలవాటు చేస్తున్నాయి. దానికి కొసమెరుపు చిరుగాలిలా స్పృశించి స్పందింపజేసే నీ మాటల ముత్యాలు."

"థ్యాంక్స్. కీప్ ద ఫ్లాగ్ ఫ్లయింగ్ ఆల్వేస్."

"అది సరే క్వాలిటీస్ ఎలా వస్తున్నాయి?"

"సూపర్బ్.. హెల్డ్ ఓవర్ ఒన్ ఇంచ్ నలభై.. క్వాలిటీ రేషియో సెవంటీఫోర్.. త్రూ కోటర్ ఫైవ్ పాయింట్ ఒన్.. సెటమ్ ఇన్ లామినా టూ పాయింట్ త్రీ"

"అవర్లీ ఫీడ్‌బ్యాక్ ఈయగలవా?"

"రాత్రిపూట మీ నిద్రపని డిస్టర్బ్ చేయాల్సి వస్తుందేమో!"

"నీ చేత డిస్టర్బ్ చేయించుకుందామనేగా?"

"ఒకే తప్పకుండా"

"గుడ్‌నైట్"

"మరలా ఇదేమాట. గుడ్‌నైట్ చెబితే వేకప్ వరకు మిమ్మల్ని ఒదిలేయమనేగా అర్థం"

"ఓ సారీ! అవర్లీ ఫోన్ చేసి చెప్పు.. ఓకే?" ఫోన్ పెట్టేశాడు.

ఇది కేదార్‌కి మామూలే. క్వాలిటీస్ అంటూనో, మెనూ అంటూనో, టుబాకో శాంపిల్స్, మోయిశ్చర్స్ అంటూనో శ్రీనీల ఎప్పుడూ టచ్‌లో ఉంటుంది.

ఆమె అక్కడి క్వాలిటీ ఎగ్జామినర్. ఆత్మవిశ్వాసాన్ని మనసులో నింపుకొని కేదార్‌తో విశ్వాసంగా మాట్లాడే ఆమె అంటే అతనికి అభిమానం ఏర్పడింది. ఊహలు వెనక్కి వెళ్ళి ఆమెతోటి జ్ఞాపకాల్ని నెమరువేసుకోసాగాయి.

* * *

"మిస్టర్ కేదార్‌నాథ్! మార్టురు ప్లాంట్‌కి డిప్యుటేషన్ మీద ఇన్‌ఛార్జీగా నిన్ను నామినేట్ చేశాం. ఆల్‌మోస్ట్ అక్కడ టుబాకో ప్రోసెసింగ్


చదవండి! చదివించండి!!

ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

ఫిబ్రవరి 2004 సంచిక

విజ్ఞాన వినోదాల విపంచిక



పాఠకుల శీర్షిక

## అనుభవాలు - జ్ఞాపకాలు

**నా** చిన్నతనం గెద్దనాపల్లి, కిర్లంపూడి గ్రామాలలో గడిచింది. సినిమాలు 1931లో ప్రారంభమయినా స్టేజి నాటకాల జోరు 1940 వచ్చినా తగ్గలేదు. సురభి కంపెనీవారు ముఖ్యమయిన ఊళ్ళలో తాము స్వయంగా హాలు నిర్మించుకొని పౌరాణిక-సాంఘిక నాటకాలు రోజు విడిచి రోజు ప్రదర్శించేవారు. వారు ఏర్పాటుచేసిన సీన్లు, లైటింగు, వైరు వర్కులు చూస్తుంటే ఆశ్చర్యం వేసేది. నారదుడు ఆకాశ సంచారం, ఆకాశంలో విష్ణువు ప్రత్యక్షం కావటం, నదిలో నీరు త్రాగే దృశ్యం వంటివి ఎన్నో ప్రదర్శించేవారు. మా మేనమామ నూకల పెదవెంకయ్య సిద్ధాంతిగారు సురభి కంపెనీవారికి ముహూర్తాలు పెట్టడం కారణంగా ఆయన నన్ను నాటకాలకు తీసికెళ్ళేవారు. ఆ విధంగా ముప్పై నాటకాలు చూశాను. సురభి ప్రసాదరావు కంపెనీలో రామయ్య, శాంతకుమారి, నాగు లక్ష్మీకుమారి మొదలయినవారు బాగా నటించేవారు. శాంతకుమారి, నాగు లక్ష్మీకుమారి ఆ కాలంలో వచ్చిన బారిష్టరు పార్వతీశం-బొండాపెళ్ళి అనే సినిమాలో కూడా నటించారు.

మా నాన్న మేనమామ శిష్టా మార్కండేయ సోమయాజులుగారు కొంతమంది ఔత్సాహికులతో నాటకం కంపెనీ ఏర్పాటుచేసి గోదావరి జిల్లాలలో ప్రముఖ పట్టణాలలో, గ్రామాలలో నాటకాలు ప్రదర్శిస్తూ, వాటిలో ఆయనే హార్మోనియం వాయించేవాడు. ఆ నాటకాలలో ప్రసిద్ధిపొందిన కొచ్చర్లకోట సత్యనారాయణ (సినీయాక్టరు) ఎన్.వి.ఎల్. నరసింహాచార్యులు, మామిళ్ళపల్లి సూర్యనారాయణ, అమ్మణీబాయి, అంజనీబాయి, (ఈనాటి అంజలీదేవి కావచ్చు) నటించేవారు. లవకుశ నాటకంలో నన్ను, మా తమ్ముణ్ణి లవకుశులుగా నటింపచేయాలని పాటలు పాడించి కొంతకాలం శిక్షణ ఇచ్చారు. మాకు వయస్సు చాలదని, స్టేజిపై భయపడి పారిపోతామని భావించి మా కంటె చాలా పెద్ద వయస్సువారిని ఎన్నుకున్నారు. ఈనాటికి ఆనాటి నాటకాలు, నటీనటుల నటనా ప్రతిభ జ్ఞాపకం వస్తుంటుంది.

**- తొయ్యేటి భానుమూర్తి**

ఓ ఆరు నెలల వరకు ఉండొచ్చు. అప్పటివరకు నీ సర్వీసెస్ అక్కడ కావాలి" ఆనాటి తన మేనేజరు మాటలకి ముందర తటపటాయించాడు.

మార్టూరు అంటే ఫ్యాక్షనిజానికి పెట్టింది పేరు అంటారు. ఎప్పుడూ అక్కడ ఆధిపత్య పోరు.. ఒక వర్గంపై ఒకరు దాచేయడాలు, ఒకరిని ఒకరు చంపుకోవడాలు, నరుక్కోవడాలు, కర్ఫ్యూలు.. కక్షలు.. కార్పణ్యాలు. ఎప్పుడూ పేపర్లో ప్రముఖ వార్తలలో కనిపించే ఆ ఊరు వెళ్ళడానికి విముఖత ప్రదర్శించాడు మొదట్లో.

"బయట ప్రపంచంతో మనకు సంబంధం ఏమిటి చెప్పు? ప్లాంట్ వర్కు, గెస్ట్ హౌస్.. దట్ టు బ్యాచిలర్వి.. ఎక్కడ ఉంటే ఏమిటి చెప్పు.. ఇతర ప్లాంట్‌లలో పనిచేస్తే ఎక్స్‌పోజరుం టుంది" మేనేజర్ ఎడ్వైజ్‌తో మార్టూరు బయలుదేరక తప్పలేదు.

అక్కడి మనుషులు కఠినంగా ఉంటారట. ఎప్పుడూ రాక్షస నీతి తాండవిస్తుందట.. సున్నితమైన విషయాన్ని కూడా జటిలం చేసి పమపెడ్‌గా రియాక్ట్ అవుతారని తెలిసి మనసై ఒకింత కినుక వహించింది. నిరంతరం న్యూస్‌పేపర్లలో కనిపించే ఫ్యాక్షనిజం కదలాడ సాగింది. మార్టూరు హత్యలు, రాజుపాలెం లూటీలు. ముఠా కక్షలతో ఒకరినొకరు చంపుకున్న ఉదంతం. ప్రమేయముందనుకున్న రాజకీయ నాయకునికి యావజ్జీవ కారాగారం. కళ్ళముందు సినిమా రీలులా కదలాడింది.

"వెల్‌కం టూ ఎమ్ ఎల్ ఎపి. ఐ యామ్ శ్యామ్. ఫ్యాక్టరీ మేనేజర్. గ్లాడ్ టు మీట్ యూ" పరిచయ కార్యక్రమాల తరువాత ప్లాంట్‌కి తీసుకెళ్ళి పరిచయం చేశాడు.

"ప్రొడక్ట్‌లో స్టెమ్ కంట్రిబ్యూషన్ ఎంత మేడమ్?" టెస్ట్ ఇన్ఫర్‌మేషన్‌ని కంప్యూటర్‌లో ఫీడ్ చేస్తూన్న ఆమె పని చేస్తూన్న కోమలమైన చేతివేళ్ళకు విశ్రాంతినిచ్చి తలపైకెత్తింది. వినీలాకాశంలో తెరల తెరల మబ్బురంగు చీరలో మెరిసిపోతూన్న ఆమె సాయం సంధ్యలా ఉంది. ఆ చిరునవ్వుతో బరువెక్కిన మబ్బులు నవ్వుల స్వాతిచినుకులు కురిపిస్తున్నట్లుంది. శరీరం రంగు పాలకడలితో కలబడి సై అంటే సై అంటున్నట్లుగా ఉంది. పెదాలు మందారాలై అధరామృతాన్ని ఒలికిస్తున్నట్లున్నాయి.

ఇక నవ్వులు నవరత్నాల్లా ఉండి వాటిలో ఇమడ్చబడ్డ డైమండ్‌కాంతిని పోలి ఉన్నాయి. ముక్కు సంధ్యాకిరణంలా సరసత ఒనగూర్చి సేదదీరుస్తోంది. మెరిసే నక్షత్రాల్లాంటి కళ్ళు, వెన్నముద్దల్లాంటి బుగ్గలు, పిడికిట్లో ఇమిడే నడుము ఒలికించకబోయినా ఒయ్యారాల నారబోస్తూన్న ఆ పరువాల పడతిని చూసేసరికి సాధారణంగానే అనుభూతికి లోనయ్యాడు కేదార్.

"నేను మీ ప్లాంట్‌కి డిప్యూటేషన్‌మీద వచ్చాను. మా టుబాకో ప్రాసెసింగ్ అయ్యేవరకు ఇక్కడే ఉండాలి. బై ద బై ఐయామ్..."

"కేదార్.. కమింగ్ ఫ్రమ్ ఐ.టి.సి." ఫీడ్ చేస్తూన్న ఇన్ఫర్‌మేషన్‌ని సేవ్ చేయడానికి సేవ్ ఆప్షన్‌మీద కర్సర్‌ని ఉంచి క్లిక్ చేస్తూ చెప్పింది.

ఒకింత ఆశ్చర్యానికి లోనవడం అతని వంతయింది.

"మీ పేరు తెలుసుకోవచ్చా?"

"శ్రీనీల"

"క్వాలిఫికేషన్"

"బి.కాం. విత్ కంప్యూటర్ డిప్లొమా!"

కార్డ్‌వెల్ సీవ్ టెస్టర్ సెటింగ్స్, స్టెమ్ టెస్టర్ డిస్క్ చెకింగ్ గురించి అడిగేసరికి ఇన్ఫర్‌మేషన్ కన్‌ఫార్మ్ చేస్తే చెక్‌లిస్ట్ ఫైలు చూపించింది. "చూస్తుంటే రిమోట్ ఏరియా అమ్మాయిలా లేదు. అర్బన్ ప్రాంతం నుండి వచ్చి ఉంటుంది" అనుకుంటూనే వివరాలనడిగాడు.

"లేదండీ మాది లోకల్.. మా డాడీ ఇక్కడే మిల్క్ బిజినెస్ చేస్తూంటారు" నెక్స్ట్ శాంపిల్‌ని కన్వేయర్ మీద డిస్ట్రిబ్యూట్ చేస్తూ చెప్పింది.

"మార్టూరు అమ్మాయిలు ఇంత స్లిమ్‌గా ఉంటారా?" కేదార్ కాంప్లిమెంట్‌తో ఆ ముఖం విరబూసిన పారిజాతంలా వెలుగొందింది.

"థాంక్స్"

"ఎందుకు?"

"మార్టూరును మెచ్చుకున్నందుకు"

"నేను మెచ్చుకున్నది మార్టూరును కాదు. మార్టూరు అందాల్ని"

"అందమైనా.. ఆనందమైనా చూసే కళ్ళు, అనుభవించే మనసును బట్టి ఉంటుంది." డ్రైవ్‌ని స్విచ్ ఆన్ చేస్తూ చెప్పింది.

# మీ సమస్యలకు పరిష్కారాలు

## ప్రియదత్త పాఠకులకు ప్రత్యేకం

మనలో చాలామంది వివిధరకాల సమస్యలతో సతమతమవుతూ ఉంటారు. అలాంటి వారందరికీ ఉచిత రీతిని సహకరించాలన్న భావంతో, తమపేరు చెప్పడానికి అంగీకరించని ఒక ఆధ్యాత్మిక గురుదేవులు, పాఠకుల సమస్యలకు సమాధానాలివ్వడానికి అంగీకరించారని తెలపడానికి ఆనందిస్తున్నాము.

పాఠకులు ఈ క్రింది ప్రశ్న కూపన్ పూర్తిచేసి వారంలోగా మాకు పంపితే, వారి నుండి మీకు సమస్యలకు పరిష్కారమార్గాలు అందజేయడం జరుగుతుంది.

ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అంగీకరించబడవని గమనించాలి. ప్రశ్నలు మాకు చేరిన వెంటనే వరసక్రమంలో సమాధానాలు అందించడం జరుగుతుంది.

\- ఎడిటర్

### గురుదేవో మహేశ్వరః

### సమస్య - సమాధానం

పేరు: ..................................................................................

పుట్టిన తేదీ :.............. సమయం:.................. నక్షత్రం:..............................

మీ ప్రశ్న :..............................................................................

..........................................................................................

(స్థలం చాలనిచో వేరే తెల్లకాగితంపై రాసి ఈ కూపనుతోబాటు జతపర్చండి)

చిరునామా : ............................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................పిన్ కోడ్ : ..........................

**గమనిక :**

* కూపన్ జతపర్చని ప్రశ్నలు అంగీకరించబడవు.
* ఒకరు ఒక సమస్య గురించి మాత్రమే ప్రశ్న రాసి పంపాలి.
* సమాధానాలు మాకు చేరిన ప్రశ్నల వరుసక్రమంలో, ప్రియదత్తలో ప్రచురించడం జరుగుతుంది. మీ పేరు, చిరునామా రహస్యంగా ఉంచాలని భావిస్తే ముందుగా ఆ విషయం తెలపాలి.

\- ఎడిటర్

మొత్తానికి శాంపిల్ చూసి శాటిస్‌ఫై అయిన తరువాత విజిటర్స్ లాబీలోకి వెళ్ళాడు.

"రండి కేదార్‌జీ.. ప్రొడక్ట్ ఎలా ఉంది?" ఆకుపచ్చని తివాచీ పరిచి హరితాన్ని తలపింపజేసే ఆ ఎయిర్‌కండిషన్డ్ చాంబర్‌లో మేనేజర్ శ్యామ్ పలకరించాడు ఎవరికో ఫోన్‌చేస్తూ.

"ఇట్స్ ఆల్ రైట్.. మోయిశ్చర్ కేర్ తీసుకుంటే సరిపోతుంది."

"సీ షీ ఈజ్ శ్రీనీల. ఇన్‌ఛార్జ్ ఫర్ క్వాలిటీ సిస్టమ్స్" లోపలికి వస్తూన్న అమ్మాయిని పరిచయం చేశాడు.

"నీలా! సార్‌కి నిన్ను పరిచయం చేద్దామని ఫోన్ చేశాను.. బై ద బై అవర్లీ శాంపిల్స్ కలెక్ట్ చేసి కేదార్ సార్‌కి ప్రొజెక్ట్ చేయాలి."

"ఓకేసార్" బైటకు వెళుతూన్న ఆమె వెనుకే ప్రీవియస్ రన్ రిపోర్టు ఫైల్ ఇచ్చి చూస్తూండమని తనూ వెళ్ళాడు శ్యామ్.

డేటాచూస్తున్నాడేగాని అతని అంతరంగమంతా ఆ అమ్మాయి మీదే. వెన్నెల కురిపించే చిరునవ్వు.. మాటలకుతగ్గ మేనరిజమ్. క్రమంగా మార్టూరుకు వచ్చానన్న భయం తనలో సన్నగిల్లుతోంది. ఇక్కడ మనుషులు చాలా కఠినంగా ఉంటారని, చిన్నా పెద్దా, ఆడామగా అనే తేడా లేకుండా అందరూ కరకుగా ప్రవర్తిస్తారని విన్నాడు.

**(మిగతా వచ్చే సంచికలో)**


**100% AYURVEDIC PRODUCT**

గ్యాస్‌ట్రబుల్‌తో బాధపడుతున్నారా?
మలబద్ధకము తో
ఇబ్బంది పడుతున్నారా?
కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి
సంబంధించిన వ్యాధులకు అనేక
సంవత్సరముల నుండి
ప్రయోగములు చేసి చంద్రికా వారిచే
తయారుచేయబడినటువంటి
అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు

**క్యాప్‌జైమ్**

**చూర్ణము**




జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము, ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక రకములైనటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మూలికలతో తయారుచేయబడినది.

ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు

మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.
పార్కురోడ్, విజయవాడ - 1. ఫోన్ : 2424133.